www.prajasakti.com

ప్రజాశక్తి

ఆదివారం 18 ఫిబ్రవరి 2024



ఉపాధ్యాయులకు నోటీసులు అందజేత

ప్రజాశక్తి-మండపేట

ఎపి సిపిఎస్ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సిపిఎస్‌ను రద్దు చేసి ఒపిఎస్‌ను పునరుద్ధరించాలని ఓట్ ఫర్ ఒపిఎస్ అంటూ చలో ఆదివారం విజయవాడకు యూనియన్ పిలుపునిచ్చింది. ఈ నేపథ్యంలో విజయవాడలో జరిగే ధర్నాను అడ్డుకోవడంలో భాగంగా మండపేట పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోన్ని పలువురు ఉపాధ్యాయులకు పట్టణ, రూరల్ పోలీసులు ధర్నాకు వెళ్లొద్దని శనివారం నోటీసులు ఇచ్చారు.



ఉపాధ్యాయునికి నోటీసు అందజేస్తున్న పోలీసులు

యథేచ్ఛగా ఇసుక తవ్వకాలు

- కోటిపల్లి నుంచి యానాం వరకు ఐదు ర్యాంప్‌లు
- కోటగుంట, కుడుపూరు, మసకపల్లి, పాతకోట పిల్లకల వద్ద తవ్వకాలు
- ఎన్‌జిటి, హైకోర్టు ఆదేశాలు బేఖాతరు
- ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్‌కు అనుమతులు

ప్రజాశక్తి-రామచంద్రపురం

గోదావరి నదిలో కోటిపల్లి నుంచి యానాం వరకు ఎటువంటి ఇసుక తవ్వకాలు జరపకూడదని దీని ద్వారా గోదావరి ఏటుగట్లకు ప్రమాదం పొంచి ఉందని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు ఆదేశాలు ఇచ్చింది. అప్పటి నుంచి కోటిపల్లి నుండి మసకపల్లి వరకు ఇసుక ర్యాంపులను మూసివేసి బహిరంగ వేలం నిషేధించారు. ఈ నేపథ్యంలో అక్రమార్కులు అక్కడక్కడ ఇసుక తవ్వకాలు ప్రారంభించినప్పుడు ఈ ప్రాంతానికి చెందిన వివి.రామరాజుతోపాటు



కుడుపూరు లంకల్లో ఇసుక తవ్వకాలు



కోట గుంట నుంచి లారీలో ఇసుక తరలింపు

కొందరు హైకోర్టు ఆశ్రయించారు.

హైకోర్టు సైతం ఎన్‌జిటి ఆదేశాలు అమలు చేయాలని నిలిపివేయాలని ఆదేశించింది. అయితే గత పది రోజులుగా ప్రతిమ ఇన్ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీ తమకు అనుమతులు ఉన్నాయంటూ మైనింగ్స్ శాఖ డైరెక్టర్ విజి.వెంకటరెడ్డి పేరుతో రెండేళ్లకు ఇసుక తవ్వకాలకు అనుమతులు ఇచ్చారంటూ కె.గంగవరం మండలం నుంచి యానాం వరకు ఐదు ఇసుక ర్యాంపులు ఏర్పాటు చేశారు. వీటిలో రెండు ఇసుక ర్యాంపులు జెసిబి లతో తవ్వుతూ లారీ రూ.6వేలు చొప్పున బొండు ఇసుక ఇది ఫిల్లింగ్ లోనికి వాడతారు. ఇవి కోటగుంట, కుడుపూరు వద్ద ఏటి గొట్టం తవ్వుకుని గోదావరి నదిపాయ వరకు ర్యాంపు వేసుకుని తవ్వకాలు కొనసాగిస్తున్నారు. పాతకోట, మసకపల్లి , పిల్లలంక వద్ద ఇసుక ర్యాంపుల్లో కట్టుబడికే అవసరమైన ఇసుకను సరఫరా చేస్తున్నారు. గత ఏడాది డిసెంబరు 22న మైన్స్ అండ్ జియాలజీ దీనికి అనుమతులు ఇచ్చినట్టుగా కాంట్రాక్టర్లు తెలుపుతున్నారు. నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ హైకోర్టు నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న ఈ ర్యాంపులకు ప్రభుత్వం ఎలా అనుమతులు ఇచ్చిందంటూ పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇసుక అక్రమ తవ్వకాలు కాంట్రాక్టర్లపై రాష్ట్రవ్యాప్తంగా అనుమతులు లభించడం పట్ల పలువురు తీవ్రంగా విమర్శిస్తున్నారు.

ఏటిగట్లను తవ్వి ర్యాంపులు

ఇసుక ర్యాంపులకు అనుమతులు తెచ్చుకున్న కాంట్రాక్టర్లు ఏటిగట్లను తవ్వి రాంపులకి మారాలు వేసుకుంటున్నారని, దీని ద్వారా ఏటిగట్లకు ప్రమాదం పొంచి ఉందని వ్యవసాయ సలహా కమిటీ చైర్మన్ ఇళ్ల సూర్య నారాయణ ఆందోళన వ్యక్తం చేశారు. ఏటి గట్టు లను తవ్వేయడం వల్ల గట్లు బలహీనపడి వర్షాకాలంలో గోదావరి వరదలు వచ్చే సమయంలో ప్రమాదాలు పొంచి ఉన్నాయని, గట్లు తెగితే గ్రామాలు పంట పొలాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆయన వివరించారు. ఏటిగట్లను తవ్వి రోడ్లు వేసుకోవడం రాంపులు ఏర్పాటు చేయడం గోదావరి పరివాహక శాఖ అధికారులు ఇరిగేషన్ శాఖ అధికారులు, చర్యలు తీసుకోలేదని వారంతా చోద్యం చూస్తున్నారని సూర్య నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏటి కట్టలను పరిరక్షించాలని గట్లకు హాని కలవకుండా చూడాల్సిన అధికారులు నిమ్మకు నేరెత్తినట్లు వ్యవహరించడం ఏమిటని ఆయన ప్రశ్నించారు. దీనిపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



కుడుపూరు ఏటిగట్టు తవ్వి ఏర్పాటుచేసిన ఇసుక ర్యాంప్ ఇ



మసకపల్లి వద్ద అమ్మకానికి సిద్ధంగా ఉన్న ఇసుక

ఆందోళన చెందుతున్న పరిసర ప్రాంతాల రైతులు

గోదావరి నది పరివాహక ప్రాంతంలో తవ్వకాలు జరపటం వల్ల ప్రమాదం పొంచి ఉందని పరిసర ప్రాంతాలు రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

కె.గంగవరం మండలంలో అయిదు చోట్ల తవ్వకాలు జరుగుతున్న విషయాన్ని 'ప్రజాశక్తి' తహాశీల్దార్ దృష్టిఇకి తీసుకువెళ్లింది. దీనిపై ఆయన స్పందించారు. ఈ క్రింది విధంగా సమాధానమిచ్చారు.

కమిషనర్‌కు లేఖ రాశాం...



కె.గంగవరం మండలంలోనీ గోదా వరి ఏటిగట్టును ఆనుకుని జరుగుతున్న ఇసుక తవ్వకాలపై మైనింగ్ కమిషనర్ లెటర్ పెట్టాం. కె.గంగవరం మండలంలోని అయిదు చోట్ల జరుగుతున్న ఇసుక తవ్వకాలపై ఇప్పటికే పలువురు ఇసుక తవ్వకం దారులను పిలిపించి మాట్లాడాము. అయితే ఇంకా తవ్వకాలు కొనసాగడంపై మైనింగ్ కమిషనర్‌కు లెటర్ పెట్టామన్నారు. దీనికి ఇంకా అధికారుల నుంచి సమాధానం రాలేదని, ఉన్నత అధికారులు ఆదేశాలతో తదుపరి చర్యలు చేపడతాం.

-రవీంద్రనాథ్, తహాశీల్దార్,కె.గంగవరం మండలం

కరోనా సాయం స్వాహాపై ఎసిబి విచారణ

న్యాయం కోసం బాధితురాలి ఎదురుచూపు

ప్రజాశక్తి-కాట్రేనికోన

కరోనా సాయం స్వాహాపై ఏసీబీ విచారణ. మూడేళ్లు కావస్తున్నా అందని సాయం అక్రమార్కులపై చర్యలు శూన్యం.

కరోనా డెత్ ఎక్స్ గ్రేషియా పంపిణీ అవకతకులపై అవినీతి నిరోధక శాఖ విచారణ చేపట్టింది. ఎసిబి విచారణలో అనేక వాస్తవాలు, అక్రమాలు వెలుగులోకి వచ్చినట్లు తెలిసింది. కాట్రేనికోన మండలం నడవపల్లి గ్రామానికి చెందిన కొంకి సింహాద్రి కరోనాతో 2021 మే 22న కాకినాడ జిజిహెచ్ లో మతి చెందాడు. అన్ని ధ్రువపత్రాలతో మతుడు భార్య మంగాదేవి కోవిడ్ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసినా సొమ్ము అందలేదు. ఎన్ని దరఖాస్తులు చేసినా అధికారులు పట్టించుకోలేదు. చివరికి విసిగి వేశారిన మంగాదేవి అనుమానం వచ్చి సమాచార హక్కు చట్టం ద్వారా తన దరఖాస్తు మంజూరు విషయమే గతంలోనే సమాచారం అడగడంతో అసలు నిజం బయట పడింది. కాకినాడ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయం రికార్డులు ప్రకారం సిడి ఎసిఇజి-01180, ఎస్బిఐ అకౌంటు నెంబర్ 30579550429లో ఏడాది క్రితమే రూ.50000 జమ చేసినట్లు, కాకినాడ జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని హెచ్ సెక్షన్ లో సంప్రదించాలని సమాచారం అందించారు. అయితే ఈ అకౌంటు బినామీ గా తేలింది. ఈ అకౌంటు తనది కాదని, సొమ్మును కావాలనే వేరే జిల్లాకు చెందిన వారి అకౌంట్ కు బదలాయించారని బాధితురాలు మంగాదేవి లోబో దిబో మంటోంది.దీంతో బాధితురాలు మంగాదేవి కాకినాడ డిఆర్ఒకు విన్నవించినా, హెచ్ సెక్షన్ సిబ్బందిని పలుసార్లు కలిసినా సరైన సమాధానం రాలేదు. న్యాయం జరగలేదు. మతుడు సింహాద్రి కరోనా ఫైలు సిబ్బంది చేతివాటంతో కలెక్టర్ కార్యాలయంలో మాయమైనట్లు తెలిసింది. దీంతో అధికారులు సిబ్బందిపై చర్య తీసుకోలేక, బాధితురాలికి ఆర్థిక సహాయం అందించలేక విచారణ పేరుతో వాస్తవాన్ని దాచిపెడుతూ కాలయాపన చేస్తున్నారని ఆమె వాపోతోంది . ఇక చేసేది ఏమీ లేక చివరగా బాధితురాలు మంగాదేవి తన ఫిర్యాదులు, దరఖాస్తులపై తీసుకున్న చర్యలు, నివేదికలు, తనకు మంజూరైన కరోనా ఆర్థిక సహాయం అందించడంలో జాప్యంనకు గల కారణాలను తెలపాలంటూ కాకినాడ జిల్లా కలెక్టర్‌ను సమాచార హక్కు చట్టం ద్వారా మరోసారి కోరింది. దీంతో అసలు విషయం బయటపడడంతో కాకినాడ జిల్లా కలెక్టర్ కృతిక శుక్లా డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ద్వారా కాట్రేనికోన తహాశీల్దార్ దీనిపై విచారణ చేయాలని ఆదేశించారు. బాధితరాలు అకౌంటుకు సొమ్ము జమ అయినదా లేదా సిఎఫ్ఎంఎస్ అకౌంటుకు లింకు అయిన బ్యాంక్ అకౌంట్‌కు జమ అయినదా? తదితర వివరాలతో విచారణ నివేదిక పంపాలని ఆ ఉత్తర్వుల్లో కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు కాట్రేనికోన మండల తహాశీల్దార్ విచారణ జరిపి ఇటీవలనే నివేదిక సమర్పించారు. ఇదే సమయంలో మంగాదేవి తను సొమ్ము కాజేశారంటూ అవినీతి నిరోధక శాఖకు ఫిర్యాదు చేసింది. ఆమె ఫిర్యాదు మేరకు రాజమహేంద్రవరం ఎసిబి డిఎస్పి విచారణకు ఆదేశించడంతో సిబ్బంది తహాశీల్దార్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ఇటీవల బాధితు రాలు స్వగ్రామం నడవపల్లి ఇంటికి వెళ్లిన ఎసిబి సిబ్బంది జరిగిన అక్రమాలపై విచారణ చేశారు. ఆమె తమ గోడును వారికి వెల్లబుచ్చుకుంది. ఉన్నతాధికారుల ద్వారా న్యాయం చేస్తామని చెప్పారని మంగాదేవి తెలిపింది. కరోనా ఆర్థిక సాయం కోసం ఆమె ఎదురు చూస్తోంది. అధికారులు కరుణించేది ఎప్పుడో..

ఎపిఎస్‌ఎస్ సంస్థ సేవలు అభినందనీయం

ప్రజాశక్తి-మండపేట

ఎపి ఎస్ఎస్ సాంఘిక సంస్థ సేవలు అభినందనీయమని కౌన్సిలర్ చిట్టూరి సతీష్, పట్టణ ప్రముఖులు జంపా రాంబాబులు అన్నారు. ఈ సంస్థ ఆధ్వర్యంలో 90 రోజుల కుట్టు మిషన్ శిక్షణ ఇచ్చారు. అనంతరం 30 మంది శిక్షణ నేర్చుకున్న మహిళలకు శనివారం కుట్టు మిషన్, సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. పలువురు మాట్లాడుతూ మహిళా జీవనోపాధికి ఎంతగానో తోడ్పాటున అందిస్తున్న ఇటువంటి సంస్థ సేవలు మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి టిపి.ప్రసాద్, రత్నాకర్ తదితరులు పాల్గొన్నారు.



శిక్షణ పొందిన మహిళలతో సతీష్ తదితరులు

పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న సిఎం జగన్

ప్రజాశక్తి-ఐ.పోలవరం

సిఎం జగన్ పేదలు కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేశారనిఎం ఎల్ ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ అన్నారు కేశనకుర్రు గ్రామ పంచాయతీ అరుంధతి నగర్, పేర్రాజు చెరువు గ్రామాలలో వాటర్ ట్యాంకులు నిర్మాణానికి ఎంఎల్ఎ శనివారం శంకుస్థాపన చేశారు. ఆర్‌డబ్ల్యూఎస్. జె.ఇ శైలజ పర్యవేక్షణలో స్థానిక సర్పంచ్ బీర సత్యకుమారి సమక్షంలో ఎం.పి.పి.మోర్త రాణి మిరియం జ్యోతి,జెడ్.పి.టి.సి.సభ్యులు ముదునూరి సతీష్ రాజు, వైసిపి.మండల కన్వీనర్ పిన్నమరాజు వెంకట పతిరాజు ఆధ్వర్యంలో జల జీవన్ మిషన్ పథకం ద్వారా రూ.50లక్షల వ్యయంతో వాటర్ ట్యాంకుల నిర్మాణానికి ఎంఎల్ఎ.సతీష్ కుమార్ శంకుస్థాపనలు చేశారు. పేర్రాజు చెరువు గ్రామానికి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి స్థల దాత కమ్మ సుబ్బారావును సన్మానించారు. కార్యక్రమంలో ,రాష్ట్ర నాయకులు కోరుకొండ సత్య నారాయణ, వైస్.ఎంపిపి. బాబ్జీరాజు,స్థానిక సర్పంచ్ బీర సత్యకుమారి, సొసైటీ అధ్యక్షులు ఇందుకూరి రంగరాజు ,మోకా రవికుమార్, వీరేశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ వాసురాజు పాల్గొన్నారు.



వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్ తదితరులు

కార్టూ'నిజం'



అందరికీ టిక్కెట్లు ఇవ్వడం కుదర్దయ్యా కావాలంటే... రాజధాని ఫైల్స్ సినిమా టిక్కెట్స్ ఇస్తార్త... చూసిరండి..!!!

డిమాండ్లు నెరవేర్చాలని జెఏసి ఆధ్వర్యంలో నిరసన



నల్లబ్యాడ్జీల ధరించి కొత్తపేటలో జెఎసి ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి-యంత్రాంగం

ప్రభుత్వం తమ డిమాండ్లు నెరవేర్చాలని రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు దశలవారీ పోరాటంలో భాగంగా శనివారం జిల్లాలో జెఎసి నాయకులు తహశీల్దార్ కార్యాలయాలు ఎదుట ధర్నా నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నల్లబ్యాడ్జీలు ధరించి ర్యాలీలు నిర్వహించారు

కొత్తపేట ఉద్యోగ, ఉపాధ్యాయ పెన్షనర్ల న్యాయమైన డిమాండ్లు కోసం శనివారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా, నిరసన కార్యక్రమాలు చేశారు . ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు ఎపి జెఎసి.రాష్ట్ర పిలుపుమేర ఉద్యోగ ఉపాధ్యాయ పెన్సర్ల న్యాయమైన డిమాండ్ల కోసం జెఏసి కొత్తపేట తాలూకా యూనిట్ చైర్మన్ మోటూరి రామారావు ఆధ్వర్యంలో కొత్తపేట తహశీల్దార్ ఆఫీస్ నుంచి పాతబస్టాండ్ వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి ధర్నా, ర్యాలీ నిర్వహించారు ఈకార్యక్రమంలో యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్ జ్యోతిబసు, జెఏసి కొత్తపేట తాలూకా యూనిట్ కో చైర్మన్ వై.సత్తిరాజు, కన్వీనర్ నల్లా వెంకటరామారావు, వైస్ చైర్మన్‌లు ఆచంట రామ చంద్ర ప్రసాద్, కెపిసిఎచ్.సూర్యారావు, ఎవి సుబ్బారావు, తుల్లూరు విజయలక్ష్మి, జాయింట్ కన్వీనర్ లు జి.రామ కుమార్, బి శేష గిరిరావు, కోశాధికారి బి నారాయణ, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి వై.మురళి మోహన్, తదితరులు పాల్గొన్నారు. **ముమ్మిడివరం** ఉద్యోగుల సమస్యలు పరిష్కరించకుంటే ఆందోళన బాట తప్పదని ముమ్మిడివరం తాలూకా జెఏసి పేర్కొంది. రాష్ట్ర జెఏసి పిలుపుమేరకు దశలవారీ పోరాటంలో భాగంగా శనివారం ముమ్మిడివరం తహశీల్దార్ కార్యాలయం ఎదుట సమైక్యాంధ్ర శిబిరంలో తాలూకా జెఏసి అధ్యక్షుడు సుంకర శ్రీహరి అధ్వర్యంలో చేపట్టిన నిరసన, ధర్నా మరియు ర్యాలీ కార్యక్రమాన్ని తాలూకా పెన్షనర్ల సంఘం అధ్యక్షుడు రెడ్డి వీరాస్వామి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన గత 5 ఏళ్లలో ఉద్యోగ కార్మిక సమస్యలపై వ్యవహరిస్తున్న తీరుతో ఉపాధ్యాయ, ఉద్యోగ, కార్మిక, పెన్షనర్లు, కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఉద్యోగుల హక్కుగా రావలసిన డీఎ బకాయిలు,గత 5 ఏళ్లలో ఒక్క డి ఎ బకాయి కూడా విడుదల కాకపోవడంతో పాటు, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఉద్యోగుల జీతభత్యాల కోసం ప్రకటించే పిఆర్‌సి లో తీవ్ర అన్యాయం జరిగిందని మండిపడ్డారు. కార్యక్రమానికి ముందు జాతీయ రహదారి 216 పై స్థానిక కాశి వాని తూము సెంటర్ నుంచి తహశీల్దార్ కార్యాలయం వరకు నిరసన ర్యాలీ ప్రదర్శన చేసి తహశీల్దార్ శ్రీను నాయక్ కు వినతిపత్రం అందించారు. కార్యక్రమం లో జనిపల్లి సత్యనారాయణ, కోలా కష్ణ, టి.దుర్గా ప్రసాద్, సిలరపు శ్రీనివాస్, కె.పెరి శెట్టి, సిహెచ్.చిట్టిబాబు, అబ్దుల్ సత్తార్, .బాబాయ్, బి నాగేశ్వర రావు, బీర కష్ణమూర్తి పి హిమ బిందులతో పాటు నియోజకవర్గ పరిధిలోని ముమ్మిడివరం, ఐ.పోలవరం, కాట్రేనికోన మండలాల నుంచి ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మికులు మరియు కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు పాల్గొన్నారు.



ముమ్మిడివరంలో ఉద్యోగ, ఉపాధ్యాయ కార్మిక సంఘాల నిరసన

జాతీయ స్థాయికి 'తొండవరం' ప్రాజెక్ట్

ప్రజాశక్తి-అంబాజీపేట

జాతీయస్థాయిలో మినిస్ట్రీస్ ఆఫ్ ఎడ్యుకేషన్ మరియు బిర్లా ఇన్స్టిట్యూట్స్ ఆఫ్ టెక్నాలజీ జైపూర్ నిర్వహించిన ఎస్ఐసి ఇన్నోవేషన్ కాంటెస్ట్‌లో తొండవరం హైస్కూల్ విద్యార్థులు ప్రదర్శించిన ప్రాజెక్టు ఎంపికైంది. జాతీయ స్థాయిలో 24 ఉత్తమ ప్రాజెక్టులు ఎంపిక కాగా వాటిలో ఏపీ నుంచి అంబాజీపేట మండలం తొండవరం హైస్కూల్ ఎంపికైంది.. వాతావరణ కాలుష్యాన్ని తగ్గించడానికి కొబ్బరి పీచుతో తయారు చేసిన కోకోనట్ క్వాయర్ కార్బన్ డయాక్సైడ్ ఫిల్టర్ ను ఉపాధ్యాయులు ఎం.గణేష్ నరసింహారావు విద్యార్థులు ఎస్.శ్రీరామ్, ఎం.నమిత,ఎం.పార్వతి, ప్రాజెక్ట్ రూపకల్పకులుగా నిలిచారు. వారిని డిఇఒ ఎం.కమల కుమారి, డీఎస్ఓ సుబ్రహ్మణ్యం, అంబాజీపేట ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్ తదితరులు శనివారం అభినందించారు.



విద్యార్థులు రూపొందించి ప్రాజెక్టు



పాపారావును సన్మానిస్తున్న కమిటీ సభ్యులు

పారిశ్రామిక వేత్త పాపారావుకు సన్మానం

ప్రజాశక్తి-ఆలమూరు

మండంలోని కలవచర్ల సీతారామ ఆలయ వార్షికోత్సవాల నేపథ్యంలో పారిశ్రామికవేత్త, మురళీకృష్ణ సంస్థల అధినేత, దాత వంటిపల్లి పాపారావు ఆలయ ఉత్సవ కమిటీకి శనివారం రూ. 40 వేలు విరాళంగా ఇచ్చారు. అలాగే ఆయన స్వామివారిని దర్శించుకున్నారు

ముందుగా గ్రామ పెద్దలు పాపారావుకు ఘన స్వాగతం పలికి సన్మానించారు. ఈ సందర్భంగా పాపారావు మాట్లాడుతూ గ్రామ శ్రేయస్సు కొరకు మీరు చేసే సప్తాహ కార్యక్రమాలతో వర్షాలు సమృద్ధిగా కురిసి పాడిపంటలు, జీవరాశులు సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు.

అంతర్వేదికి ప్రత్యేక బస్సులు

ప్రజాశక్తి -అమలాపురం

అంతర్వేది శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి కళ్యాణం, రథోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశామని అమలాపురం డిపో మేనేజర్ మూర్తి శనివారం తెలిపారు. 19వ తేదీ ఉదయం నుంచి 20వ తేదీ రాత్రి రథోత్సవం అయ్యే వరకు అమలాపురం- అంతర్వేది, అప్పనపల్లి - అంతర్వేది, పల్లం-అంతర్వేది రూట్లల్లోప్రయాణికుల కొరకు 40 ప్రత్యేక బస్సులు ఏర్పాటుచేశామన్నారు. ప్రయాణికులు ఈ బస్సులను వినియోగించుకోవాలన్నారు.

ఉచిత హోమియో శిబిరం

ప్రజాశక్తి-మండపేట

అర్తమూరులో ఎస్‌బి ఎస్ఆర్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత హో మియో వైద్య శిబిరాన్ని రామవరం యూనియన్ సబ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీనియర్ మేనేజర్ ఎం. చైతన్య, మేనేజర్ కె.సురేష్ శనివారం ప్రారంభించారు. సుమారు 300 మంది రోగులను వైద్యులు పరీక్షించి మందులు పంపిణీ చేశారు.

చెల్లూరులో ' బాబు ష్యూరిటీ'

ప్రజాశక్తి-మండపేట

వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో టిడిపి, జనసేన కూటమి గెలుపు ఖాయమని ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు అన్నారు. రాయవరం మండలంలోని చెల్లూరు గ్రామంలో 2వ రోజు 'బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ' కార్యక్రమంలో ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు, పార్టీ శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్రం అభివృద్ధి పథంలో ప్రయాణం చేయాలన్నా, ప్రజలకు మంచి జరగాలన్నా జనసేన టిడిపి సంకీర్ణ ప్రభుత్వం రావాలన్నారు.కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



పాల్గొన్న ఎంఎల్ఎ వేగుళ్ల

దేవస్థానం భూములు అన్యాక్రాంతం

- అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి కల్యాణానికి ఏటా చందాలు వసూలు
- దేవాలయానికి రూ.కోట్ల విలువైన భూమి
- ప్రారంభమైన స్వామి వారి కల్యాణోత్సవాలు

ప్రజాశక్తి-రాజోలు

అంతర్వేది లక్ష్మీ నరసింహస్వామి దేవాలయానికి విలువైన భూములు, ఖరీదైన ఆస్తులు ఉన్నాయి. అయితే ఏటా స్వామి వారి కళ్యాణానికి చందాల వసూళ్లు చేయాల్సిన పరిస్థితి. అయితే ఆలయానికి ఉన్న ఆదాయ వనరులకు తగ్గట్టుగా ఆలయాభివద్ధి జరగలేదనేది స్థానికుల వాదన. అత్యంత విలువైన భూములున్నప్పటికీ వాటి ద్వారా ఆదాయం సమకూర్చుకునే ప్రయత్నాలు జరగడం లేదని చెబుతున్నారు.

కల్యాణం పేరుతో వసూళ్లు

స్వామి వారి కల్యాణం పేరుతో ప్రతి ఏటా పంచాయతీల నుంచి వసూళ్లు చేస్తుంటారు. రాజోలు, మలికిపురం, సఖినేటిపల్లి మామిడికుదురు, పి.గన్నవరం, అంబాజీపేట మండలాలలోని 107 పంచాయతీలోని మెజర్ పంచాయతీలు 32 ఉన్నాయి. మైనర్ పంచాయతీ లు 75.. మేజర్ పంచాయతీల్లో ఒక్కొక పంచాయతీ నుంచి రూ.3వేలు, మైనర్ పంచాయతీ నుంచి రూ. 2వేలు చొప్పున నుంచి కల్యాణం పేరుతో వసూళ్లు చేస్తుంటారు. రాజోలు, మలికిపురం, మామిడికుదురు, సఖినేటిపల్లి, పి.గన్నవరం ఈ ఐదు మండలాల మండల పరిషత్ నుంచి ఒక్కొక్క మండల పరిషత్ నుంచి రూ.30 వేలు వసూళ్లు చేస్తున్నారు. దేవాలయం పేరున రూ.కోట్ల ఆస్తులు ఉన్నా, దేవాలయంలో హుండీల ద్వారా, నిత్యాన్నదానం ద్వారా, భక్తుల కానుకల ద్వారా రూ.కోట్ల ఆదాయం వస్తున్నా ప్రతి ఏటా పంచాయతీలు, మండల పరిషత్ నుంచి రూ.వేలు వసూళు చేయడం సరికాదని స్థానికులు అభిప్రాయ పడుతున్నారు.

రికార్డుల ప్రకారం సుమారు 900 ఎకరాల భూములు

అంతర్వేది ఆలయానికి రికార్డుల ప్రకారం సుమారు సుమారు 900 ఎకరాల భూములున్నాయని అమలాపురం ఆర్‌డిఒ చెబుతున్నారు. తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 32 గ్రామాల్లో ఇవి ఉన్నాయి. వాటిలో మెరక 416 ఎకరాలు కాగా, పల్లం 476 ఎకరాలుగా రికార్డులు చెబుతున్నాయి. తొలినాళ్లలో రికార్డుల ప్రకారం మెరక, పల్లం అంటూ ప్రస్తావించిన భూములు కూడా ప్రస్తుతం ఆక్వా సాగు కారణంగా కలిసిపోయినట్లు, అన్ని భూములను చదును చేసి చెరువులు తవ్వేసినట్లు కనిపిస్తోంది. అన్యాక్రాంతంపై తాము ఎంత ప్రయత్నం చేసినా ఫలితం ఉండడం లేదని ట్రస్ట్ బోర్డ్ సభ్యులు అంటున్నారు. గత ప్రభుత్వ హయంలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు ఆస్తుల అన్యాక్రాంతంపై పట్టుబట్టారు. చివరకు కొందరు లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. ఆలయ భూముల్లో శాశ్వత నిర్మాణాలకు అవకాశం లేకపోయినా పంచాయతీలు అనుమతినిచ్చాయి. అలాంటి వాటిపై లోకాయుక్త సీరియస్అయ్యింది. అలాంటి నిర్మాణాలను తొలగించాలని పంచాయితీరాజ్ శాఖను ఆదేశించింది. అయినా పట్టించుకున్న వారు లేరు. ఆలయానికి లీజు ద్వారా ఏటా రూ.కోట్లు ఆదాయం రావాలి. కానీ నేటికీ నామమాత్రపు లీజులే ఉన్నాయి. ఎకరాకి రూ.300, రూ.200 చొప్పున వసూలు చేసే భూములు కూడా ఉన్నాయి. పైగా అవన్నీ ఇప్పుడు సామాన్యుల నుంచి పెద్దల చేతుల్లోకి మారిపోయాయి. అంతర్వేది దేవస్థానం భూములను వివిధ సొసైటీల పేరుతో సాగు నిమిత్తం కేటాయించారు. దేవాదాయ, ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో ఉన్న భూములను స్వల్ప లీజు రుసుంతో సామాన్యులకు కేటాయించారు. స్థానికులు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, దేవాలయ నిర్వహణకు లోటు రాకుండా చూసేందుకు ఈ భూములను అప్పగించారు. అందులో కులాల వారీగా ఏర్పడిన వివిధ సొసైటీలు కూడా ఉన్నాయి. తొలుత మెరక భూముల్లో కొబ్బరి, పల్లం నేలలో వరి ఎక్కువగా సాగు చేసేవారు. అయితే గడిచిన మూడు దశాబ్దాలుగా అంతర్వేది ప్రాంతంలో ఆక్వాసాగు జోరందుకుంది. ఇప్పుడు పూర్తిగా విస్తరించింది. దాంతో కొబ్బరి తోటలను తొలగించారు. వరి పొలాలను కూడా చెరువులుగా మార్చేశారు. ఆ క్రమంలో తాము సాగు చేయాలని ప్రయత్నించిన కొందరు లీజుదారులకు కూడా అవకాశం లేకుండా పోయింది.



అన్యాక్రాంతం అవుతున్న దేవదాయ భూములు

కిడ్నీ బాధితునికి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అంబాజీపేట

రెండు కిడ్నీలు పాడై బాధపడుతున్న పొన్నమండకు చెందిన బల్ల రామ్ యోజన (13)కి కిడ్నీ ట్రాన్స్ ప్లాంట్ కోసం ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ తొండవరం నాగాబత్తుల రామకష్ణ చేతుల మీదుగా రూ.12,800 ఆర్థిక సాయం శనివారం కుటుంబ సభ్యులుగా అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షులు నాగాబత్తుల జాను రాంబాబు, ఉపాధ్యక్షులు రాంబాబు, పల్లంకుర్రు సెక్రటరీ రాము ముద్దిడ్డి, జాయింట్ సెక్రెటరీ ప్రసాద్, ట్రెజరర్ మాధవ్, సభ్యులు రవి సిద్ధు, ఆనంద్, తాతాజీ, రాజేష్, వరప్రసాద్, మధు సాయి, రమేష్, తదితరులు పాల్గొన్నారు.



సాయం అందిస్తున్న ఫ్రెండ్స్ ఫరెవర్ హెల్పింగ్ సంస్థ సభ్యులు

నేరాలు ఘోరాలు



పోలీసులు స్వాధీనం చేసుకున్న నకిలీ కరెన్సీ,సామగ్రి

దొంగ నోట్ల ముఠా అరెస్ట్

పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

రూ.75 వేల నకిలీ కరెన్సీ స్వాధీనం

ప్రజాశక్తి-రామచంద్రపురం

దొంగనోట్లను ముద్రించి చలామణి చేస్తున్న ముఠాను రామచంద్రపురం పోలీసులు శనివారం పట్టుకున్నారు. పక్కా సమచారంతో దాడి చేసి నలుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వీరి నుంచి రూ.75వేల విలువ చేసే నకిలీ నోట్లోను స్వాధీనం చేసుకున్నారు. ఈ వివరాలను డిఎస్‌పి బి.రామకృష్ణ మీడియాకు వివరించారు. వ్యసనాలకు అలవాటు పడి సులువుగా డబ్బులు సంపాదించాలని ఉద్దేశంతో మొగంటి గోపి, బోయి గోవిందరాజు, వాసంశెట్టి వీరభద్ర రఘురాం, బాడుగంటి వీర వెంకటరమణ నకిలీ నోట్లు ముద్రణ ప్రారంభించారని తెలిపారు. ఈ కేసుతో ప్రమేయం ఉన్న మరో ఇరువురు చల్లా నూకారెడ్డి, మీసాల అప్పల రాజు పరారీలో ఉన్నారని తెలిపారు. త్వరలోనే వారిని అరెస్టు చేస్తామని వివరించారు. నిందితుల వద్ద నకిలీ నగదుతో పాటు ప్రింటర్, పెన్ డ్రైవ్ ల్యాప్‌టాప్, ఇతర వస్తువులను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసును ఛేదించిన సిఐ ధర్మరాజు, ఎస్‌ఐ సురేష్‌బాబులను ఎస్‌పి అభినందించారని తెలిపారు.

అనుమానాస్పద స్థితిలో వివాహిత మృతి

ప్రజాశక్తి-రామచంద్రపురం



వరలక్ష్మి(ఫైల్)

మండలంలోని ద్రాక్షారామం బియ్యంపేటలో వివాహిత అనుమానాస్పద స్థితిలో మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బియ్యంపేటకు చెందిన దొంగల వరలక్ష్మి(30) కన్పించట్లేదని ఈనెల 14న భర్త దొంగల నరసింహమూర్తి పోలీసులకు ఫిర్యాదు చేశారు వివాహిత అదృశ్యంపై పోలీసులు కేసు నమోదు చేశారు. శనివారం ఉదయం ఒక బావిలో దుర్వాసన రవాడంతో స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. బావిలో మృతదేహాన్ని బయటకు తీశారు మృతదేహం వరలక్ష్మిదిగా బంధువులు గుర్తించారు. మతురాలికి ఒక పాప ఉందని దీనిపై అనుమానాస్పద మతిగా కేసు నమోదు చేశామని పోలీసులు తెలిపారు. మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం రామచంద్రపురం ఏరియా ఆసుపత్రికి తరలించామని ఎస్‌ఐ సురేంద్ర తెలిపారు.

విద్యుదాఘాతంతో యువకుని మృతి

ప్రజాశక్తి - సామర్లకోట

ఆంజనేయ స్వామి ఆలయం సమీపంలో విద్యుదాఘాతానికి గురై బ్రౌన్‌పేటకు చెందిన చెక్క ఆనంద్‌కుమార్(27) మృతి చెందాడు. ప్రయివేట్ కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్న ఆనంద్‌కుమార్ విద్యుత్ స్తంభంపై పని చేస్తుండగా కరెంట్ షాక్‌కు గురయ్యాడు. స్తంభం పైనుంచి కిందపడి మృతి చెందాడు. ఆనంద్‌కుమార్‌కు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. భార్య ప్రస్తుతం గర్భిణిగా ఉంది. ప్రమాదం సమాచారంతో ట్రాన్స్‌కో అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. ఈ ప్రమాదంపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

ప్రజాశక్తి - సామర్లకోట

సామర్లకోటకు చెందిన పోలీస్ ఇంటిలిజెన్స్ కానిస్టేబుల్ రాజ్‌కుమార్ రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడ్డారు. శనివారం విధి నిర్వహణలో భాగంగా మోటారు సైకిల్‌పై వెళుతున్న రాజ్‌కుమార్ ప్రమాదవశాత్తు అదుపు తప్పి కింద పడిపోయారు. ఈ ప్రమాదంలో ఆయన తలకు, చేతులకు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం నిమిత్తం కాకినాడకు తరలించారు.

అక్రమంగా మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం

మండలంలోని నందిగూడెంలో శనివారం అక్రమంగా మద్యం అమ్ముతున్న ఒక వ్యక్తిని అదుపులోనికి తీసున్నట్టు ఎస్‌ఐ కె.సతీష్‌కుమార్ తెలిపారు. అతని నుంచి ఆరు బీరు బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్టు తలిలపారు. అనుమతులు లేకుండా మద్యం అమ్మకాల జరిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

చోరీలకు పాల్పడుతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

అద్దెకు వచ్చి చోరీలకు పాల్పడుతున్న వ్యక్తిని కడియం పోలీసులు శనివారం అరెస్టు చేశారు. సిఐ బి.తులసీధర్ కడియం పోలీస్ స్టేషన్లో ఈ వివరాలను వెల్లడించారు. పెరవలి మండలం ఖండవల్లికి చెందిన పల్లెపు విజయ్‌కుమార్ కడియం మండలం వేమగిరిలో దొడ్డా ఉమాపార్వతి బంధువుల ఇంటిలో 3 నెలలు క్రితం అద్దెకు దిగాడు. ఉమా పార్వతి ఇంట్లోని సుమారు రూ.2లక్షల విలువైన బంగారు నగలను అపహరించాడు. బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు గాలింపు చర్యలు చేపట్టారు. రాజమహేంద్రవరం నల్లమందు సందులో విజయ్‌కుమార్‌ను కడియం ఎస్‌ఐ బి.నాగదుర్గాప్రసాద్, కానిస్టేబుల్స్ శివ, రవి, కుమార్ అదుపులోనికి తీసుకున్నారు. నిందితుడు తరచూ ఊర్లు మారుతూ ఇంటి యజమానులు, చుట్టు పక్కల వారితో స్నేహం చేస్తూ, నమ్మకంగా ఉండి వారి ఇళ్లలో దొంగతనాలు చేస్తూ ఉంటాడని తెలిపారు. ఇతడిపై పలుప్రాంతాల్లో చోరీ కేసులు ఉన్నాయని తెలిపారు. నిందితుని రాజమహేంద్రవరం కోర్టుకు రిమాండ్ నిమిత్తం తరలించినట్లు వెల్లడించారు.

గ్రామీణ బంద్‌తో హెచ్చరిక



ఐక్యత చాటిన కర్షకులు, కార్మికులు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

గ్రామీణ బంద్, పారిశ్రామిక సమ్మెలతో కార్మికులు, కర్షకులు కేంద్రానికి హెచ్చరికలు చేశారు. కేంద్ర కార్మిక సంఘాలు, రైతు సంఘాల పిలుపు నేపథ్యంలో ఈ నెల 16న నిర్వహించిన గ్రామీణ బంద్‌ను, పారిశ్రామిక సమ్మెలో భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు. కార్మికులు, కర్షకుల ఐక్యతను మరోమారు చాటిచెప్పారు.

ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీలలో రైతులు, కార్మికులు, ఉద్యోగులు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి హెచ్చరికలు జారీ చేశారు. కేంద్రంలో బిజెపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కార్పొరేట్ల జపం పట్టింది. ప్రోత్సాహకాల పేరుతో వారికి పెద్దఎత్తున రాయితీలు కల్పించింది. దేశంలో అధిక సంఖ్యలో ప్రజలు ఉపాధి పొందుతున్న వ్యవసాయ రంగాన్ని పూర్తిగా అటకెక్కించింది. కనీస మద్దతు ధర లేకపోవడంతో రైతాంగం అప్పుల ఊబిలో కూరకుపోయింది. గత సమ్మె కాలంలో ఇచ్చిని హామీలను సైతం పూర్తిగా వదిలేయడంతో కర్షకులు దేశవ్యాప్త బంద్‌లో పాల్గొని తమ వ్యతికేతను వెల్లబుచ్చారు. ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు సంస్థలకు కారుచౌకగా కట్టబెట్టడంతో ఉద్యోగులకు ఉద్యోగ భద్రత కరువవుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాల వల్ల లక్షలాది పరిశ్రమలు మూతబడ్డాయి. కోట్లాది మంది కార్మికులు వీధిన పడ్డారు. ఇటువంటి ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా కేంద్ర కార్మిక సంఘాలు దేశ వ్యాప్తంగా బంద్‌కు పిలుపునిచ్చాయి. ఈ బంద్‌కు వివిధ ప్రజా సంఘాలు సైతం మద్దతు తెలిపి కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టాయి. స్కీమ్ వర్కర్లు సైతం బంద్‌లో పాల్గొని సంఘీభావం తెలిపారు.

అందరి చూపూ ఎన్నికల వైపే

సార్వత్రిక ఎన్నికలకు రంగం సిద్ధమవుతోంది. ఒక వైపు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ఇప్పటికే పొత్తులు, అభ్యర్థుల ఎంపిక ప్రక్రియ దాదాపుగా పూర్తి చేశాయి. అధికార పార్టీ అభ్యర్థులను సైతం ప్రకటించగా ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, జనసేన కూటమి త్వరలోనే ప్రకటించే అవకాశాలున్నాయని ఆయా పార్టీల ముఖ్యనాయకులు చెబుతున్నారు. మరోవైపు అధికార యంత్రాంగమూ పూర్తిగా సంసిద్ధమవుతోంది. ఇప్పటికే ఓటర్ల జాబితా దాదాపుగా ఖరారు చేసిన విషయం విదితమే. అయితే ఇప్పటికీ దరఖాస్తులు చేసుకునే అవకాశం ఉండటంతో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి కొత్త ఓట్లను చేర్చే ప్రక్రియ కొనసాగుతోంది. ఇంకో ఎన్నికల సిబ్బంది జాబితా తయారు చేయాలని ఎన్నికల సంఘం ప్రకటన జారీ చేయటంతో అధికారులు ఆ దిశగా అడుగులు ప్రారంభించారు. ఈ కసరత్తు పూర్తయిన వెంటనే రోజుల వ్యవధిలోనే ఎన్నికల నగరా మోగే అవకాశం కనిపిస్తోంది.

పరీక్షల సీజన్

విద్యార్థుల్లో పరీక్షల ఫియర్ మొదలైంది. మార్చిలో పదో తరగతి, ఇంటర్మీడియెట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు ఇప్పటికే విద్యాశాఖ ప్రకటించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో పరీక్షల నిర్వహణకు అధికార యంత్రాంగం రంగం సిద్ధం చేశారు. ఈ నేపథ్యంలో విద్యార్థులను పరీక్షలకు సిద్ధం చేస్తున్నారు. పదో తరగతి విద్యార్థులకు ఇప్పటికే ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న విషయం విదితమే. మరో వైపు ఇంటర్మీడియెట్ విద్యార్థులకు ఈ ఏడాది పాఠ్యపుస్తకాలు సైతం ఇవ్వకుండా విద్యా సంవత్సరం పూర్తి చేయడంపై సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. పదో తరగతి, ఇంటర్మీడియెట్ ఫలితాల్లో రెండేళ్లుగా జిల్లా పూర్తిగా వెనుకబడిన విషయం విదితమే. గత పరిస్థితుల నుంచి పాఠాలను తీసుకుని ఈ సారైనా మెరుగైన ఫలితాల దిశగా అడుగులు వేయాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

స్ఫూర్తి నింపిన బాలోత్సవం

తూర్పు గోదావరి జిల్లా కేంద్రమైన రాజమహేంద్రవరంలో నిర్వహించిన బాలోత్సవం బాలలకు స్ఫూర్తినిచ్చింది. ఈ కార్యక్రమంలో సుమారు 165 పాఠశాలల నుంచి విద్యార్థులు పాల్గొని తమ ప్రతిభను చాటారు. 32 అంశాలో జరిగిన ఈ పోటీలలో 6 వేల మంది విద్యార్థులు భాగస్వాములయ్యారు. మరో 5 వేల మంది ప్రేక్షకులు రావడంతో శ్రీ కందుకూరి విద్యా సంస్థల ప్రాంగణంలో పండుగ వాతావరణం నెలకొంది. ముగింపు సభకు జిల్లా ప్రముఖులు హాజరై ఈ ఒరవడి రాబోయే రోజుల్లోనూ కొనసాగించాలని ఆకాంక్షన వెలిబుచ్చారు. తమ వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు. చిన్నారుల ప్రతిభా పాఠవాలను కీర్తించారు. బహుమతులు అందజేశారు.

సంస్థాగత మార్పులకు వారధులు వాలంటీర్లు

మంత్రి పినిపేవిశ్వరూప్

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం



వాలంటీర్లను సత్కరిస్తున్న మంత్రి పినిపే విశ్వరూప్

క్షేత్రస్థాయి పరిపాలన వ్యవస్థలో సంస్థాగత మార్పులకు వారధులుగా వాలంటీర్లు నిలిచారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పినిపే విశ్వరూప్ కొనియాడారు. గొల్లవిల్లిలో శనివారం వైసిపి మండల అధ్యక్షుడు బద్రి బాబ్జి అధ్యక్షతన నిర్వహించిన వాలంటీర్ల అభినందన పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమంలో మంత్రి విశ్వరూప్ పాల్గొన్నారు. మండలంలో విశేష ప్రతిభ కనబరిచిన ఒకరికి సేవా వజ్ర రూ.45 వేలు, ఐదుగురికి సేవా రత్న ఒక్కొక్కరికీ రూ.30 వేలు, మిగిలిన 324 మంది వాలంటీర్లకు రూ.15 వేల చొప్పున బహుకరించి వారిని దుశ్శాలు వాలు కప్పి ప్రశంసా పత్రాలు మెడల్స్ అందజేశారు. మంత్రి మాట్లాడుతూ వాలంటీర్లకు మూడేళ్లుగా ఇస్తున్న ప్రోత్సాహకాలను ప్రస్తుత నాలుగో విడతలో 30 శాతం పెంచి ఇస్తున్నామన్నారు.సంక్షేమ పథకాల అమల్లో లబ్ధిదారుల మనోభావాలను అత్యుత్తమంగా సేకరించిన వారిని ఎంపిక చేసి ప్రత్యేక నగదు బహుమతులను ప్రభుత్వం అందిస్తోందని తెలిపారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జొన్నాడ శ్రీదుర్గ, జెడ్‌పిటిసి సభ్యుడు సభ్యుడు గెడ్డం సంపదరావు, సర్పంచ్ ల సమాఖ్య మండల అధ్యక్షుడు కడిమి చిన్నవరాజు, మునిపల్లి సర్పంచ్ యర్రంశెట్టి రామచంద్రరావు, ఎంపిటిసిల సమాఖ్య మండల అధ్యక్షుడు పెట్టా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రొటోకాల్‌పై మాట్లాడే అర్హత ఎంఎల్‌ఎకు లేదు

ప్రజాశక్తి-మండపేట



సమావేశంలో మాట్లాడుతున్న రాజబాబు తదితరులు

ప్రొటోకాల్‌పై మాట్లా డే అర్హత ఎంఎల్‌ఎ వేగుళ్ల జోగేశ్వరరావుకు లేదని వైసిపి రాష్ట్ర నాయకులు, మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు రెడ్డి రాజబాబు అన్నారు. శనివారం స్థానిక వైసిపి కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు, వైసిపి నాయకులు కర్రి పాపారాయుడు, ఏడిద సర్పంచ్ బూరిగ ఆశీర్వాదంతో కలిసి మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో అనేక సందర్భాల్లో గెలిచిన వారిని పక్కన పెట్టి ఓడిపోయిన వారికి పెత్తనమిచ్చిన సంఘటనలు కోకొల్లలు ఉన్నాయన్నారు. గత కౌన్సిల్ సమావేశాల్లో అప్పటి కౌన్సిలర్ వరలక్ష్మి తన వార్డు సమస్యలపై అడిగితే చైర్మన్ సమాధానం చెప్పాల్సి వుండగా ఎంఎల్‌ఎ తమవారి వార్డు పనులు అన్నీ పనులు పూర్తి చేసాకే మీ వార్డు పనులు చేస్తామన్న చెప్పిన సంగతిని గుర్తుచేశారు. అంతే కాకుండా రేపు టిడ్కో ఇళ్లు పంపిణీ చేస్తామనగా ముందు రోజు ధర్నా చేయడం సబబేనా అని ప్రశ్నించారు. టిడ్కో ఇళ్ల దగ్గర ప్రొటోకాల్ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చిన నిధులకే ఎంఎల్‌ఎ అధ్యక్షత వుంటుందన్నారు. మున్సిపల్ నిధులతో చేసిన పనులకు చైర్పర్సన్ అధ్యక్షతన జరుగుతుందన్నారు. ఈ విషయంలో ప్రొటోకాల్ ఉల్లంఘన జరగలేదన్నారు. అనంతరం తోట, పాపారాయుడులు మాట్లాడుతూ. గత ప్రభుత్వ హయాంలో ఎన్ని రూ.కోట్లతో విద్యుత్ పనులు చేపట్టారో ఎంఎల్‌ఎ చెప్పాలన్నారు. కార్యక్రమంలో కౌన్సిల్ విప్ పోతంశెట్టి ప్రసాద్, ఎంపిపి ఉండమట్ల వాసు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వేతనాలు చెల్లించాలని రిలే నిరాహార దీక్ష

ప్రజాశక్తి-అయినవిల్లి



పోతుకూరులో దీక్షలు చేస్తున్న బాధితులు

పోతుకూరు గ్రామంలో జగనన్న లే అవుట్‌లో నిర్వహించిన పనులకు వేతనాలు చెలించాలని బాధితులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు శనివారానికి అయిదో రోజుకు చేరాయి. జగనన్న లే అవుట్ లో రీఫిలింగ్ చేసేందుకు 2021లో చేపట్టిన పనులు నిమిత్తం కాంట్రాక్టు పనులు కమిడి వెంకటేశ్వరరావు చేపట్టారు. అయితే ఆయన ఇప్పటివరకు లే అవుట్ లో పనులను నిర్వహించిన ట్రాక్టర్ యజమానులకు, జెసిబి యజమానులకు ఇవ్వవలసిన డబ్బులు కొంత మేర చెల్లించారని బాధితులు అన్నారు. అయితే అప్పటినుంచి మిగిలిన డబ్బులు ఇవ్వకుండా కాలయాపన చేస్తున్నారని, అధికారులు తమకు న్యాయం చేయాలని కోరుతూ రిలే నిరాహారదీక్షలు కొనసాగాయి. దీక్షా శిబిరాన్ని పలువురు నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు బాధితులు మాట్లాడుతూ ఐదు రోజులుగా నిరాహార దీక్ష కొనసాగిస్తున్నప్పటికీ కాంట్రాక్టర్ నుంచి కాని అధికారుల నుంచి ఎటువంటి స్పందన లేదన్నారు. దీనిపై అధికారులు విచారణ జరిపి తమకు రావలసిన డబ్బులు మొత్తం న్యాయపరంగా ఇప్పించాలని కోరుతున్నామన్నారు. లేకుంటే రెండు మూడు రోజుల్లో అమర నిరాహార దీక్ష చేపడతామని బాధితులు తెలిపారు.

పెండింగ్‌లో బిల్లులు: వెంకటేశ్వరరావు

ఈ విషయంపై కాంట్రాక్టర్ కామిడీ వెంకటేశ్వరరావు వివరణ కోరగా పనులు నిర్వహించిన ట్రాక్టర్ జెసిబి యజమానులకు డబ్బులు ఇవ్వవలసిన మాట వాస్తవమేనని అన్నారు. అయితే ప్రభుత్వం నుంచి రావాల్సిన బిల్లులు మొత్తం పెండింగ్లో ఉండడంతో ఇవ్వలేకపోయానని అన్నారు. ఇప్పటివరకు నా దగ్గర ఉన్నటువంటి డబ్బులు, కొంత అప్పు చేసి, తాకట్టు పెట్టి ఖర్చు పెట్టానని బిల్లులు రాకుంటే నేనేం చేస్తానని అన్నారు. ఈ రకంగానైనా ప్రభుత్వం స్పందించి బిల్లులు విడుదల చేయాలని కోరుతున్నానని ఆయన తెలిపారు.

భార్య కాపురానికి రావడం లేదని ఆత్మహత్య

ప్రజాశక్తి-రాజానగరం

భార్య కాపురానికి రావడం లేదని మనస్తాపంతో భర్త ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలో పుణ్యక్షేత్రంలో శనివారం చోటు చేసుకుంది. ఎస్‌ఐ మనోహర్ తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన రాపాక ప్రసాద్ (36)కు ఇద్దరు పిల్లలు ఉన్నారు. మద్యానికి బానిసయ్యాడు. ఈ నేపథ్యంలో ఏడాది కాలంగా భార్య పిల్లలతో కలిసి పుట్టింటికి వెళ్లిపోయింది. పలుమార్లు ప్రసాద్ అత్తవారింటికి వెళ్లి కాపురానికి రావాలని భార్యను కోరాడు. ఆమె రాకపోవడంతో మనస్తాపానికి గురయ్యాడు. పంటపొలాల్లో పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడు. స్థానికులు గుర్తించి వెంటనే రాజమహేంద్రవరం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించి మృతి చెందాడు. పోలీసులు కేసు నమోదు చేశారు.


బ్యాంకు ఖాతాలో డబ్బులు కాజేశారంటూ ఫిర్యాదు

ప్రజాశక్తి - సీతానగరం

బ్యాంక్ అకౌంట్‌లో డబ్బులు కాజేసారని వంగలపూడికి చెందిన తిగిరిపల్లి మార్తమ్మ శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. భర్త మరణంతో మార్తమ్మ వంగలపూడిలో ఒంటరిగా నివసిస్తోంది. ప్రభుత్వం అందించే ఆర్థిక సాయం కోసం ప్రభుత్వ సచివాలయం చుట్టూ ఏడాదికాలంగా తిరుగుతోంది. ఈ క్రమంలో నాలుగు రోజుల సర్పంచ్ తనకు ఆర్థిక సాయం వచ్చిందని, బ్యాంక్ ఖాతాలో ప్రభుత్వం డబ్బులు జమ చేసినట్టు చెప్పారన్నారు. దీంతో బ్యాంకులో వాకబు చేయగా డబ్బులు జమ అయ్యాయని, గతేడాది జూన్ 24 నుంచి ఆగస్టు 1వ తేదీల మధ్య సుమారు రూ.1.80 వేలను ఎటిఎం ద్వారా డ్రా చేసినట్టు చెప్పారన్నారు. దీంతో ఆమె పోలీసులకు ఫిర్యాదు చేశారు.

బాలబాలాజీ స్వామిని దర్శించుకున్న ఎపి హైకోర్ట్ జడ్జి

ప్రజాశక్తి-మామిడికుదురు



ఎపి హైకోర్ట్ జడ్జి దంపతులకు సత్కారం

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని ఎపి హైకోర్ట్ జడ్జి టి.మల్లి కార్జురావు దంపతులు శనివారం దర్శించుకున్నారు. వారికి ఆలయ అర్చకులు శేష వస్త్రంతో వేద ఆశ్వరవచనం చేయగా ఆలయ ఛైర్మన్ చిట్టూరి రామకష్ణ, ఆలయ సహాయకమిషనర్ గ్రంధి మాధవి స్వామి వారి చిత్రపటం, ప్రసాదం లు అందజేశారు. వారి వెంట నగరం ఎస్‌ఐ పి.సురేష్, రెవెన్యూ అధికారులు ఉన్నారు.

నిత్యాన్నదానానికి దాత విరాళం

బాల బాలాజీ స్వామి శాశ్వత నిత్యాన్న దాన ట్రస్ట్‌కు రాయవరం మండలం వెదురుపాక వాసులు వానపల్లి లక్ష్మీ సత్యనారాయణమ్మ జ్ఞాపకార్థం భర్త సూర్య సత్యనారాయణ మూర్తి మరియు కుటుంబ సభ్యులు రూ.10,116 విరాళం ఇచ్చారని సహాయకమిషనర్ తెలిపారు. దాత కుటుంబసభ్యులకు స్వామి వారి చిత్రపటం, ప్రసాదం అందచేచామన్నారు.

టిడిపి కార్యకర్తల అభిప్రాయాలు గౌరవిస్తాం

ప్రజాశక్తి-రామచంద్రపురం

టిడిపి కార్యకర్తల అభిప్రాయాలు పరిగణనలోనికి తీసుకుంటామని, కార్యకర్తల అభిప్రాయాలకు గౌరవిస్తామని ఆ పార్టీ రాష్ట్ర నాయకులు కింజరాపు అచ్చన్నాయుడు తెలిపారని రామచంద్రపురం నియోజకవర్గ సీనియర్ పార్టీ నాయకులు వివరించారు. రామచంద్రపురం పట్టణ, కె.గంగవరం, కాజులూరు, మండలాల నాయకులను మంగళగిరిలో టిడిపి కార్యాలయానికికి పిలిచి నియోజకవర్గం పరిస్థితి పై ఆయన చర్చించారని శనివారం కార్యకర్తలు తెలిపారు. నియోజవర్గ స్థానికునికి టిక్కెట్ ఇస్తే బాగుంటుందని, ఇటీవల పార్టీ నుంచి పలువురు క్లస్టర్ ఇంచార్జ్ లను తొలగించడం పై వారంతా ఆగ్రహం వ్యక్తం చేసినట్లు తెలిపారు. కార్యకర్తల అభిప్రాయాలను తప్పకుండా పరిగణిస్తామని అచ్చం నాయుడు హామీ ఇచ్చారని వారు తెలిపారు. మంగళగిరి వెళ్లిన వారిలో చింతపల్లి వీరభదర్ రావు, మేడిశెట్టి రవికుమార్, నండూరి ఫణికుమార్ తదితరులు ఉన్నారు.



రామచంద్రపురం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్తలు

కోట గ్రామంలో రేవు శ్రీను పర్యటన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ఇటీవల టిడిపిలో చేరిన రేవు శ్రీను కె.గంగవరం మండలంలోని కోట గ్రామంలో పర్యటించారు. అభిమానులు, నాయకులు కార్యకర్తలతో ఆయన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు టిడిపిలో చేరినట్లు రేవు శ్రీను అనుచరులు తెలిపారు.

19న జనార్ధన స్వామి తిరుకల్యాణం

ప్రజాశక్తి మండపేట

స్థానిక జనార్ధన స్వామి తిరుకల్యాణం ఈనెల 19న తెల్లవారు జామున నిర్వహిచనున్నట్లు కార్యనిర్వాహక అధికారి తెలిపారు. 20న మధ్యాహ్నం స్వామివారి రథోత్సవం నిర్వహించనున్నారు. 21న స్వామివారు గరుడ వాహనంపై రథం వరకు ఊరేగింపు, 22వ తేదీ రథం దేవాలయానికి చేరుకుంటుంది. సదస్యము, 23న చోరోత్సవం, 24న అవభద చక్రస్నానం, 25న శ్రీపుష్పయాగం నిర్వహిస్తారన్నారు.

మందేశ్వర స్వామిని దర్శించుకున్న రైల్వే ఉద్యోగి

ప్రజాశక్తి-కొత్తపేట

మండల పరిధిలోని మందపల్లి గ్రామంలో మందేశ్వర స్వామిని విజయవాడ రైల్వే డిపార్ట్మెంట్ కు చెందిన డి.శ్రీనివాసరావు(ఐఆర్ఎస్ఇ) ఎడిఆర్ఎమ్ శనివారం దర్శించుకున్నారు ఆయనకు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి స్వామివారి చిత్రపటాన్ని న్ని బహుకరించారు. స్వామి వారికి తైలాభిషేకములు జరిపించుటకు టిక్కెట్ల రూపేణా రూ.81,787,అన్న ప్రసాదం విరాళాలుగా రూ.25,623 ఆదాయం వచ్చినట్లు సహాయ కమిషనర్ మరియు కార్యనిర్వహణాధికారి కె. విజయ లక్ష్మి తెలిపారు.

టిడిపి నేత నరసింహరావుకు నాయకుల పరామర్శ

ప్రజాశక్తి-కొత్తపేట

టిడిపి నాయకులు తాడి నరసింహరావును ముమ్మిడివరంలో ఆయన స్వగృహంలో కొత్తపేట టిడిపి నాయకులు పరామర్శించారు. తాడి నరసింహరావు మాతృమూర్తి తాడి పొన్నమ్మ ఇటీవలే మరణించారు. మాతృవియోగంతో బాధపడుతున్న నరసింహారావును కొత్తపేట టిడిపి నాయకులు ధర్నాల రామకృష్ణ, కంఠంశెట్టి శ్రీనివాస్ బండారు సత్తిబాబు ముత్యాల బాబ్జి గుబ్బల మూర్తి దాట్ల బుచ్చి బాబు పరామర్శించారు.

అంగన్‌వాడీ పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

కాకినాడ రూరల్ ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ సహాయకుల పోస్టు లకు దరఖాస్తులను స్వీకరిస్తున్నట్లు సిడిపిఒ వై.లక్ష్మీ శనివారం తెలి పారు. తూరంగి-3 ఎస్‌సి, రమణ య్యపేట-3 ఒసి జనరల్ కేటగి రీలకు కేటాయించారన్నారు. దర ఖాస్తులు చేసుకునే అభ్యర్థినులు స్థానిక వార్డుకు చెందిన వివాహిత మహిళై ఉండాలన్నారు. 10వ తరగతి ఉత్తీర్ణులై, 2023 జులై 1 నాటికి 21 ఏళ్ల నుంచి 35 ఏళ్ల లోపు అభ్యర్థులు అర్హులన్నారు. అభ్యర్థులు కాకినాడ రూరల్ ప్రాజెక్టు కార్యాలయంలో దరఖా స్తులను 22వ తేదీ 5 గంటలలోపు అందిం చాలన్నారు. సెలక్షన్ కమిటీ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించి ఎంపిక చేస్తారని ఆమె తెలిపారు.

మైనారిటీల అభివృద్ధికి కృషి

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్రంలో మైనారిటీల అభివృద్ధికి వైసిపి ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని పెద్దాపురం నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ దవులూరి దొరబాబు అన్నారు. శనివారం స్థానిక మున్సిపల్ సెంటర్‌లోని అంబేద్కర్ భవనంలో గుర్రాల చందు స్టీఫెన్ అధ్యక్షతన జరిగిన పెద్దాపురం నియోజక వర్గ స్థాయి క్రిస్టియన్ మైనారిటీ పాస్టర్స్ అసోసియేషన్ ఆత్మీయ సమావేశంలో ఆయన మాట్లాడారు. వైఎస్ జగన్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి అట్టడుగు, పేద, బలహీన, మైనారిటీ వర్గాల అభ్యున్నత కోసం, వారి సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నారన్నారు.

IN THE COURT OF THE 4th ADDITIONAL DISTRICT JUDGE :: KAKINADA

G.O.P. No. 97 / 2023

(In the matter of custody of the minor and property belonging to Appalabathula Gowri Lakshmi Naga Rama Surekha, aged 14 years (DOB 19-04-2009), D/o. Appalabathula Ganesh, being minors represented by her mother and natural guardian, Appalabathula Swathi, W/o. Appalabathula Ganesh, R/o. D.No.31-1-24, Rangayyanaidu Street, Suryanarayanapuram, Kakinada,Kakinada Urban Mandal)

Between:
Appalabathula Swathi ...Petitioner
and
Nil ...Resondent

పై నెంబరు పిటిషన్‌లో పిటిషనర్ గారి కుమార్తె Appalabathula Gowri Lakshmi Naga Rama Surekha మైనరు అయినందున పిటిషనర్ Appalabathula Swathi గార్డియన్ అయి ఉండి, సదరు మైనరు కుమార్తె చదవు మరియు ఇతర ఖర్చుల నిమిత్తం ఈ దిగువ షెడ్యూలు దాఖలా ఆస్థిలో 1/2వ వంతు ఆస్థిని అమ్ముట కొరకు పై కోర్టులో పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఈ క్రింది తెల్పిన ఆస్థి విక్రయం గురించి ఎవరికైనా, ఏ విధమైన ఆక్షేపణలు లేదా అభ్యంతరములు ఉన్న యెడల ది.**26-02-2024** తేదీకి పైన తెల్పిన కోర్టులో ఉదయం **10.30** ని॥లకు హాజరయి ఆక్షేపణలు తెలియ జేయవలెను.

SCHEDULE: East Godavari District, Kakinada Urban Mandal, Kakinada Sub-Registrar area in Kakinada Municipal Corporation area, Ward No.1, Block No.64, Kakinada, S.Atchutapuram, T.S. No.96/1, in total an extent of 270 sq.yds. in laid out into construct a Apartment divided as Flats the Name and style of PRIYANKA'S GRUHA APARTMENT, 1st Floor, D.No.64-11-1A/B4, Assessment No.1060023544, Flat No.B.4 that is constructed a plinth area of 230 sq.ft. That is in two items as mentioned below with boundaries and measurements.

A-SCHEDULE: The total an extent of 270 sq.yds. open site with boundaries and measurements.

East: 62.50" feats or 19.05 meters - The property belongs to the Y.V. Siva Rao, **West:** 62.50" feats or 19.05 meters - The house property belongs to the L.Kameswararao, **South:** 39.25" feats or 11.96 meters - The property belongs to the Nagampalli Sarweswara Rao, **North:** 38.50" feats or 11.74 meters - Subhan Saheb Street.

The total an extent of 270 sq.yards in the above measurements in a 22.50 sq.yards or 18.81 sq.meters un-divided and unspecified land and all easementary rights inclusive.

B-SCHEDULE: Description of the above A-Schedule in constructed a residential building by the name and style of PRIYANKA'S GRUHA APARTMENTS in a First Floor as a D.No.64-11/A/B4, Assessment No.1060023544 in Flat No.B.4, that was constructed 230 sq.ft. plinth area of Flat as following with boundaries and measurements.

East: Common corridor and Flat No.B-3, **West:** Open to sky, **North:** Open sky, **South:** Common corridor and Flat No.A-2 and Flat No.B-2.

Within the above boundaries and measurement of A and B Schedule total an extent of 22.50 sq.yds. site and plinth area of 230 sq.feet's B-Schedule RCC Roof House with all electrical fixtures, doors, doorways, electricity service connection, usual passages and all easementary rights inclusive.

REDDI ANNAVARAM, Advocate
D.No.1-17, Saibaba Temple Street, Gollapalem Village, Kajuluru Mandal, Kakinada Dist., Cell: 9553331888

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు, పెద్దాపురం

ఓ.ఎస్. నెం. 214/2022

బిట్వీన్:
చుండ్రు సత్యనారాయణ -వాది
మరియు
కానూరి రామలింగేశ్వరరావు -ప్రతివాది

టు:
ప్రతివాది: కానూరి రామలింగేశ్వరరావు, తండ్రి: వీరభద్రరావు, డో.నెం. 3-139, రాయభూపాలపట్నం గ్రామం, పెద్దాపురం మండలం, కాకినాడ జిల్లా.

పై నెంబరు దావాలో వాది ప్రోనోటు బాకీ వసూలు నిమిత్తం మీ మీద దాఖలు చేసిన దావాలో మీకు శ్రీ కోర్టు వారి ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపిననూ తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. పై నెంబరు దావా **ది. 05-03-2024వ సం॥రం తేదీన వాయిదా అయి ఉన్నది. కావున మీరు పై తేదీన పైన తెలిపిన కోర్టులో ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై ఆక్షేపణలు తెలియపరచుకొనవలెను. లేని ఎడల పై దావా తమ పరోక్షమున తీర్మానము చేయబడునని ఇందుమూలముగా తెలియపరచడమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)

గుణ్ణం రవికుమార్, అడ్వకేట్
మెయిన్‌రోడ్డు, సామర్లకోట
17-02-2024 సెల్:9676804050

మహారాజశ్రీ కొత్తగూడెం ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు

H.M.O.P. No. 225/2022

బిట్వీన్:
కొన్ను అలియాస్ సూరంపూడి కనకదుర్గ -వాది
మరియు
సూరంపూడి శ్రీనివాస్ -ప్రతివాది

టు:
ప్రతివాది: సూరంపూడి శ్రీనివాస్, తండ్రి: లక్ష్మీ స్వామి, వయస్సు 40 సం॥లు, వృత్తి: వ్యాపారం, నివాసం: ఇంటి నెం. 4-65, రాలగంటి, రావులపాలెం మండలం, తూర్పుగోదావరి జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం.

పైన తెలిపిన వాది మీ నుంచి విడాకులు పొందు నిమిత్తం పైన తెలిపిన న్యాయస్థానం యందు మీపై డైవర్స్ పిటిషన్ దాఖలు చేసియున్నారు. అట్టి పిటిషన్‌లో మీకు పలుమార్లు కోర్టు హాజరు కావాల్సిందిగా నోటీసులు పంపినను మీరు తీసుకొనకుండా కాలయాపన చేస్తున్నందున మీ హాజరు కొరకు **ది. 07-03-2024వ తేదీకి గౌరవ కోర్టు వారు వాయిదా వేసియున్నారు.** కావున ఆరోజు మీరు స్వయంగా గాని, మీ న్యాయవాది గారి ద్వారా గాని జవాబు చెప్పుటకు పైన తెలిపిన న్యాయస్థానం యందు **ఉదయం 10.30 ని॥లకు** హాజరు కాగలరు. లేని యెడల మీకు పరోక్షంగా తీర్పు ఇవ్వబడునని తెలియజేయడమైనది.

(కోర్టు వారి అనుమతితో)

జనపరెడ్డి గోపీకృష్ణ
న్యాయవాది, కొత్తగూడెం
కొత్తగూడెం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా
08-02-2024 సెల్: 9440144978

పురపాలక సంఘ కార్యాలయం, కొవ్వూరు

ఆర్.ఓ.సి. నెం. 10(2)/2024/ఇ1 తేది.17-02-2024

ఇ-ప్రొక్యూరుమెంట్ టెండరు నోటీసు

కొవ్వూరు పురపాలక సంఘ సాధారణ నిధులు మరియు 15వ ఆర్థిక సంఘ నిధులతో మొత్తము రూ. 30.84 లక్షల విలువ గల (5) పనులు చేయుటకు టెండర్లను ఇ-ప్రొక్యూరుమెంట్ ప్లాట్ ఫామ్ ద్వారా ప్రకటించబడినది. వివరములకు http://tender.e-procurement.gov.in దర్శించండి.

1) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ మొదలు : తేది.19-02-2024 ఉదయం గం॥ 10.30ల నుండి
2) బిడ్ డాక్యుమెంట్ డౌన్ లోడ్ ముగింపు : తేది.05-03-2024న సాయంత్రం గం॥ 4.00 వరకు
3) టెండర్లు దాఖలు చేయుటకు ముగింపు : తేది.05-03-2024 సాయంత్రం గం॥ 4.30 వరకు
4) టెండర్లు తెరచుట : తేది.05-03-2024 సాయంత్రం గం॥ 6.00 నుండి

సం/- **బి.శ్రీకాంత్**
కమిషనరు,
కొవ్వూరు పురపాలక సంఘము